18వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,25 జనవరి 2025



# బాలికలు అన్ని అన్ని రంగాల్లో ముందుండాలి - అంగన్వాడీ సూపర్వైజర్



**ఎటపాక, మేజర్ న్యూస్ :** బాలికలు అన్ని రంగలో ముందుండాలి అని అంగన్వాడీ సూపర్వైజర్ రాదా అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం అంగన్వాడి సిడిపిఓ విజయ్ గౌరీ ఆదేశాల మేరకు బేటీ బచావో, బేటీ పఢావో అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముందుగా మహిళా కానిస్టేబుల్ విజయ భారతి బాలికలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ రాధా మాట్లాడుతూ ఆడపిల్లలు కేవలం కొన్ని రంగాలకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలి అని ఆమె అన్నారు. ఉన్నత విద్యా అవకాశాలను అందిపుచుకొని ఐఏఎస్, ఐపిఎస్, ఆర్మీ, క్రీడలు తదితర రంగాల్లో పురోగతి సాదించాలి అని ఆమె తెలిపారు. కష్టతరమైన ఏ రంగానైనా ఎంచుకొని దానిలో ప్రవీణ్యత సంపాదించుకోవాలి అని ఆమె అన్నారు. బాల్యవివాహాల వల్లకలిగే అనర్ధాలు గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, బాలికలకు అన్యాయం జరగకుండాచూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె అన్నారు. సమాజంలో కొన్ని సమస్యలు వుంటాయని, ఆ సమస్యలపై పోరాడి గెలుపొందాలని ఈ సందర్భంగా హితావు పలికారు. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ ఉంటుందని దానిని చిగురింప చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రమాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు రాజ్యలక్ష్మి, విజయ లలిత, అలివేలు, స్రవంతి, కమల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోరమాండల్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం











- ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న ప్రతిభావంతులైన, పేద విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్
- గొల్లప్రోలు పీహెచ్సీ నిర్మాణం నిమిత్తం రూ.16 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్‌కు అందజేసిన కోరమాండల్ సంస్థ ప్రతినిధులు

**కాకినాడరూరల్,మేజర్‌న్యూస్ :** జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కాకినాడ రూరల్ మండలంలో వాకలపుడి వద్ద ఉన్న కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ కార్యాలయంలో నిర్వహిఒంచిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోరమాండల్ ఇంటర్నేషనల్ యూనిట్ హెడ్ సి.హెచ్.శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మొక్కను నాటారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గొల్లప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం నిమిత్తం రూ.16 లక్షల చెక్కు ను కోరమాండల్ సంస్థ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు అందజేశారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా రూపొందించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్.. కోరమండల్ సంస్థ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఇటువంటి మంచి కార్యక్రమాన్ని కొరమండల్ సంస్థ నిర్వహించడం ప్రశంసనీయమని, ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. నేడు సమాజంలో బాలికల పట్ల జరుగుతున్న పలురకాల వివక్ష, హింస మొదలగు అంశాల గూర్చి ప్రస్తావిస్తూ బాలికలు చాలా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా తల్లిదండ్రులు మగ పిల్లలు సమాజంలో ఆడపిల్లలతో ఏ విధంగా ప్రవర్తించాలో కుటుంబంలో చిన్ననాటి నుంచే నేర్పించాలన్నారు. విజ్ఞానవంతురాలైన తల్లి మాత్రమే తన కుటుంబాన్ని, పిల్లలను సక్రమంగా చూసుకోగలదని జిల్లా కలెక్టర్ తెలిపారు. బాలికలు చదువును నిర్లక్ష్యం చేయకుండా కనీసం డిగ్రీ వరకు కొనసాగించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని జిల్లాకు కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. అంతే కాకుండా జిల్లా యంత్రాంగం నుంచి లైంగిక వేధింపులకు గురగాకుండా బాలికల రక్షణలో భాగంగా ప్రత్యేకంగా వాట్సాప్ టోల్ ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేసామన్నారు. ఎవరికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా వెంటనే వాట్సాప్ నెంబర్ - 7331126044కు మెసేజ్ చేస్తే వెంటనే స్పందించి వారికి రక్షణ కల్పిస్తామని జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. అనంతరం యూనిట్ హెడ్ సి.హెచ్.శ్రీనివాసరావు కోరమాండల్ చేపడుతున్న పలురకాల కమ్యూనిటీ అభివృద్ధి మరియు బాలికల, మహిళా సాధికారత కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం ప్లాంట్ పరిసర ప్రాంతాలలో గల పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన, పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన 30 మందికి సైకిళ్లు జిల్లా కలక్టర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారా వెంకట్, కోరమాండల్ ఫైనాన్స్ మేనజర్ కృష్ణ కిషోర్, సి.ఎస్.ఆర్. మేనేజర్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో జరుగుతున్న 76వ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా..డీఆర్వో జె.వెంకటరావు, ఆర్డీవో ఎస్ మల్లి బాబు, జెడ్పీ సీఈవో లక్ష్మణ రావు, డీఆర్డీఏ ఇంన్చార్జ్ పీడీ ఎ.శ్రీనివాసరావు ఇతర అధికారులతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యే గౌరవ ప్రజా ప్రతినిధులు అధికారులు, జిల్లా వాసులు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు వివిధ శాఖల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న కార్యక్రమాల వివరాలతో కూడిన శకటాలు, స్టాల్స్ ఏర్పాటును సకాలంలో పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఈ పరిశీలనలో జేసీ వెంట కాకినాడ రూరల్ తహసీల్దార్ కూమారి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవ ర్యాలీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 7 గంటల నుంచి భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలో ఓటు హక్కు ప్రాధాన్యాన్ని వివరిస్తూ.. ప్రజలలో ఓటు చైతన్యాన్ని కలిగించనున్నారు. ఈ ర్యాలీ శనివారం ఉదయం 7 గంటల నుంచి జిల్లా పరిషత్ సెంటర్‌లో ప్రారంభమై.. కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయం వరకు సాగనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లపై అదనపు కమిషనర్ కేటి సుధాకర్ నగరపాలక సంస్థలోని సిబ్బందితో సమావేశమయ్యారు.

## శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో చండీ హెూమం



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో క్షేత్ర పాలకురాలిగా విరాజిల్లుతున్న శ్రీ వన దుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ఘనంగా చండీ హెూమం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ వనదుర్గ అమ్మవారిని వివిధ రకముల పుష్పములతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వ్రత పురోహితులు అమ్మవారికి శ్రీ సూక్తం, పురుష సూక్తం, మూల మంత్రములు, నవగ్రహ అర్చన నిర్వహించి 11 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హెూమం నిర్వహించిన భక్తులకు వేద పండితులు వేద ఆశీర్వచనం గావించగా, ఆలయ అర్చకులు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ అర్చకులు, వ్రత పురోహితులు, దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు దంపతులు, దేవస్థానం అధికారులు, భక్తులు, గ్రామస్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకన్న సన్నిధిలో కాకినాడ ఎస్పీ



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారిని శుక్రవారం కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ కుటుంబ సమేతంగా శ్రీస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చక బంధం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## మల్టీప్లెక్స్ థియేటర్స్‌లో ఆహార ధరలు నియంత్రించాలి

- మార్చి15 నుండి వినియోగదారుల సంఘాల ఏర్పాటుతో కార్యాచరణ - పౌర సంక్షేమ సంఘం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరంలోని మల్టీప్లెక్స్ సినిమా థియేటర్లలోకి ప్రేక్షకులు తమవెంట తెచ్చుకున్న త్రాగునీరు తినుబండారాలు లోపలికి తీసుకువెళ్ళే అవకాశం కల్పించాలని, ఇందుకు ఆటంకం లేకుండా బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం ప్రకటనలు చేయించాలని పౌర సంక్షేమ సంఘం కోరింది. పలు మల్టీప్లెక్స్ క్యాంటీన్స్‌లో అధిక ధరలు వెచ్చించి త్రాగునీరు, తేనీరు, ఇతర అల్పాహారాలు, కూల్ డ్రింక్స్ వంటివి హెచ్చు రేట్లకు వినియోగదారులు కొనుగోలు చేయాల్సి వస్తున్నదన్నారు. అమ్మకపు ఆహార రేట్ల పట్టిక అమలు చేయాలన్నారు. మార్చి 15 ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా 2 రైతు బజార్లు, 6 మున్సిపల్ మార్కెట్లలో వినియోగదారులతో సంఘాల ఏర్పాటు, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు యువకులకు తూనికలు కొలతల పట్ల అవగాహన శిబిరాలు నిర్వహించేందుకు కార్యనిర్వహక కమిటీ ఏర్పాటు జరుగుతుందని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు తెలిపారు.

## అదానీ గ్రూప్ యొక్క ఎసిసి మరియు అంబుజా సిమెంట్స్ స్టాల్ ప్రారంభం



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** శరవేగంగా విస్తరిస్తున్న రియల్ ఎస్టేట్ మరియు నిర్మాణ రంగాలలో తమ ఉనికిని పెంపొందించుకోవడానికి ఒక ముఖ్యమైన ఎత్తుగడగా, ఎసిసి మరియు అంబుజా సిమెంట్స్‌తో కూడిన అదానీ గ్రూప్ యొక్క సిమెంట్ విభాగం కాకినాడ క్రెడాయిలో నిర్వహించిన ప్రాపర్టీ షోలో చురుకుగా పాల్గొంది. స్టాల్ ను కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే నానాజీ తదితరులు ప్రారంభించారు. బిల్డర్లు, రియల్టర్లు మరియు ఆర్థిక సంస్థల నుండి గణనీయమైన దృష్టిని ఆకర్షించిన ఈ సంఘటనలు, సిమెంట్ పరిశ్రమలో నాణ్యత, ఆవిష్కరణ మరియు స్థిరత్వం పట్ల తమ నిబద్ధతను ప్రదర్శించడానికి ఎసిసి మరియు అంబుజా సిమెంట్స్‌లకు ఒక వేదికను తీసుకున్నాయి. అదానీ గ్రూప్, 2022లో హెూల్సిమ్ యొక్క భారతీయ ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో ఇటీవల సిమెంట్ రంగంలోకి ప్రవేశించింది, భారతదేశ మౌలిక సదుపాయాల పెరుగుదల కారణంగా అధిక-నాణ్యత సిమెంట్ కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి దాని పాదముద్ర మరియు సామర్థ్యాన్ని దూకుడుగా విస్తరిస్తోంది. క్రెడాయి కాకినాడ ప్రాపర్టీ షోలో, ఎసిసి మరియు అంబుజా సిమెంట్స్ నిర్మాణ పరిశ్రమ యొక్క విభిన్న అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన వారి విస్తృతమైన సిమెంట్ ఉత్పత్తులను హైలైట్ చేశాయి. అదేవిధంగా అదానీ గ్రూప్ యొక్క సిమెంట్ సంస్థలు పరస్పర వృద్ధిని పెంచే సంభావ్య సహకారాలు మరియు భాగస్వామ్యాల గురించి చర్చించడానికి పరిశ్రమ వాటాదారులతో నిమగ్నమై ఉన్నాయి. ఈ ప్రదర్శనలు నెట్‌వర్కింగ్ మరియు కొత్త సంబంధాలను ఏర్పరచుకోవడానికి ఉత్ప్రేరకంగా పనిచేశాయి, ఈ ప్రాంతంలో బలమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి మద్దతు ఇవ్వడంలో అదానీ గ్రూప్ అంకితభావాన్ని నొక్కి చెబుతుంది. ఈ ప్రాపర్టీ షోలలో ఎసిసి మరియు అంబుజా సిమెంట్స్ భాగస్వామ్యం భారతీయ సిమెంట్ పరిశ్రమలో అగ్రగామిగా ఎదగడానికి అదానీ గ్రూప్ యొక్క వ్యూహాత్మక దృక్పథాన్ని నొక్కి చెబుతుంది, ఈ పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి వారి గణనీయమైన వనరులు మరియు నైపుణ్యాన్ని ఉపయోగించుకుంటుంది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సేల్స్ జనరల్ మేనేజర్ నాగ మల్లేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ టెక్నికల్ హెడ్ ఏడుకొండలు, ఏరియా సేల్స్ మేనేజర్ ప్రసాద్ రెడ్డి మరియు టెక్నికల్ & మార్కెటింగ్ సిబ్బంది మరియు స్థానిక డీలర్స్ పాల్గొన్నారు.

## ఉత్తమ అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌గా తహశీల్దార్ ఎంపిక




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఉత్తమ 'అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్'గా (ఏఇఆర్ఓ) రంపచోడవరం తహసీల్దార్ పి.రామకృష్ణను ఎంపిక చేశామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి సమాచారం. ఎన్నికల నిర్వహణ, ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితా సవరణలలో కనబరిచిన ప్రతిభ ఆధారంగా అల్లూరి సీతారా మరాజు జిల్లా నుండి ఉత్తమ అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌గా రంపచో డవరం తహసీల్దార్ పి.రామకృష్ణను గుర్తించారు. ఈ నెల 25వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగుతున్న 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం అవార్డు ప్రాధాన్య కార్యకమానికి హాజరు కావాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి తహశీల్దార్ రామకృష్ణకు పిలుపు అందింది. మండలంలో అందరి బిఎల్ఓ లు, ఎన్నికల సిబ్బంది ఉమ్మడి కృషి, శ్రమ వల్లనే ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించగలిగామని తహశీల్దార్ రామకృష్ణ పేర్కొన్నారు. ఇందుకు అన్ని విధాలా తగిన సూచనలు ఇస్తూ ముందుకు నడిపి, ఈ గుర్తింపు అందించడానికి కారకులైన అల్లూరి సీతారామరాజు జిల్లా కలక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్, రంపచోడవరం సబ్ కలక్టర్, ఎలక్టరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కెఆర్ కల్పశ్రీ కు తహశీల్దార్ రామకృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారులు, రెవెన్యూ సిబ్బంది తహశీల్దార్ రామకృష్ణకు అభినందనలు తెలియజేశారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా తమనంపూడి ?



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేసు మొదలయిందనే చెప్పాలి. భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా మూడేళ్లకు ఒకసారి నిర్వహించే సంస్థాగత ఎన్నికలలో భాగంగా బూత్ కమిటీలు, గ్రామ కమిటీలు, మండలాలు, జిల్లాల వారీగా సుమారుగా పూర్తయ్యాయి. ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే 26 జిల్లాల్లో 24 జిల్లాలకు అధ్యక్షుల నియామకం పూర్తయ్యింది. ఇక ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నియామకం త్వరలో జరగనుంది. ఈ రేసులో పలువురు నేతలు ఉన్నట్టు సమాచారం. ముక్యంగా సుజనా చౌదరి, విష్ణువర్ధన్ రెడ్డి, పాక సత్యనారాయణ, తమనంపూడి రామకృష్ణారెడ్డి పేర్లు వినపడుతున్నాయి. ఇటీవలే 24 జిల్లాలకు కొత్త అధ్యక్షులను పార్టీ ప్రకటించింది. రాష్ట్ర అధ్యక్షుడుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వాసి, సీనియర్ నేత తమనంపూడి రామకృష్ణారెడ్డి పేరు బలంగా వినపడుతోంది. ఈయన అనుభవం, సీనియర్ కావడం, దేశ స్థాయి నేతలు పరిచయాలు, క్రమశిక్షణ గల నేతగా పేరు, బిజెపిలో 36 సంవత్సరాలుగా క్రియాశీల నాయకుడిగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో మూడు దశాబ్దాలకు పైగా క్రియాశీల కార్యకర్తగా ఉండటం, పార్టీ ఏ బాధ్యత అప్పజెప్పినా వందశాతం విజయవంతంగా పూర్తిచేస్తాడనే ట్రాక్ రికార్డ్ ఉండటం, పార్టీలో ఎటువంటి విభేదాలకు, గ్రూప్‌లకు తావులేకుండా క్లీన్ ఇమేజ్ కలిగి ఉండటం, సామాజిక సమీకరణాల దృష్ట్యా ఈయన సామాజికవర్గం కలసిరావడంతో కేంద్ర పెద్దలు తమనంపూడి రామకృష్ణారెడ్డిని నియామకం చేయడానికి మొగ్గు చూపిస్తున్నారని పార్టీ వర్గాల నుండి సమాచారం. పార్టీ కేడర్ సీనియర్ నాయకులు తమనంపూడికే జై కొడుతున్నారు. ఇప్పటికే గుంటూరు జిల్లా ఇంచార్జిగా కొనసాగుతూ, రాజధాని ప్రాంతంలో పట్టు సాధించడం కూడా ఈయనకు కలిసివచ్చే అంశంగా పేర్కొనవచ్చు. రావులపాలెం లోని ఈయన స్వగృహానికి నేతలు భారీగా చేరుకొని తమ మద్దతు తెలుపుచుండడం, రామకృష్ణారెడ్డి అధ్యక్షుడు అయితే పార్టీ కేడర్‌కు రాష్ట్రవ్యాప్తంగా మంచి బలం వస్తుందని పార్టీ కేడర్ బాహాటంగానే చెబుతున్నారు. ఆర్ఎస్ఎస్, అనుబంధ సంస్థల సంపూర్ణ మద్దతు కూడా తమనంపూడికే ఉండటం మరింత కలసివచ్చే అంశంగా చెబుతుండడం విశేషం.

## ప్రభువు సూచించిన శాంతి మార్గమే అందరికీ ఆచరణీయం

- ఎమ్మెల్యే బండారు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రపంచ శాంతి కోసం ఏసుప్రభువు ప్రబోధించిన శాంతి మార్గమే ప్రపంచ మానవాళికి అనుసరణీయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం ఆత్రేయపురం చిన్నపేటలో కొత్తపేట నియోజకవర్గ క్రిస్టియన్ జేఏసి మొదటి వార్షిక సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభువు ప్రబోధం మేరకు శాంతి మార్గంలోనే నియోజకవర్గంలో అన్ని కులాలు, మతాల వారిని సమన్యాయంతో చూస్తూ పరిపాలన సాగిస్తున్నానని, శాంతిమార్గం ప్రతిఒక్కరికి ఆచరణీయమన్నారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యేను జేఏసి ఆధ్వర్యంలో దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, మండల టిడిపి మాజీ అధ్యక్షు ముళ్లపూడి భాస్కరరావు, కోనాల అంబేద్కర్, చిక్కాల సత్యప్రసాద్, పాలింగి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో గుడులు, షాపులు టార్గెట్‌గా వరుస దొంగతనాలు

- వెంకటేశ్వర స్వామి గుడిలో ఐదు కిలోల వెండి చోరీ




**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం సామంతకుర్రు జనవరి 24 పల్నాడు జ్యోతి న్యూస్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం సామంతకుర్రు గ్రామంలో గురువారం అర్ధరాత్రి 1.00 గంట సమయంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలోకి ఇద్దరు దొంగలు చోరబడ్డారు. ముఖానికి మాస్కులు పెట్టుకుని అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఆలయంలోకి ప్రవేశించి వెలుగుతున్న లైట్లు ఒక్కొక్కటి తీసేసారు. ఆపై సిసి కెమెరాను ధ్వంసం చేశారు. గర్భగుడికి ఉన్న గేటు తాళం పగలగొట్టి లోపల ఉన్న ఐదు కిలోల వెండి సామాగ్రి అపహరించారు. ధ్వంసం చేసిన సీసీ కెమెరాలు పక్కనున్న కుళాయి చెరువులో పడేశారు. గ్రామస్తులు ఉదయాన్నే గుడికి వెళ్లి చూసేసరికి తాళం పగలగొట్టి ఉండటంతో అర్చకుడికి సమాచారం ఇచ్చి గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీస్ డిపార్ట్మెంట్ వారు వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సూర్య
తూర్పుగోదావరి
శనివారం, 25 జనవరి 2025
2

## నిర్మలా సీతారామన్‌తో భేటీకి హాజరైన సానా సతీష్ బాబు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్‌ను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కలిసారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరై తిరిగి స్వదేశానికి వచ్చిన చంద్రబాబు నాయుడు శుక్రవారం ఉదయం ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌కు వెళ్లారు. ఆర్థికశాఖ కార్యాలయంలో నిర్మలా సీతారామన్‌ను కలిసారు. ఆయన వెంట రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ఉన్నారు. ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రితో భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. 45 నిమిషాల పాటు సాగిన భేటీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టుల గురించి ప్రస్తావించారు. అలాగే దావోస్ పర్యటనలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన పెట్టుబడుల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్మల సీతారామన్ దృష్టికి తీసుకొచ్చారు.

## ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యం -ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



కొవ్వూరు, మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు పిక్కి నాగేంద్ర ను సాలువతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రానున్న రోజుల్లో కలిసికట్టుగా పనిచేసి నియోజవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బోడపాటి ముత్యాలరావు, పిల్లలు మరి మురళీకృష్ణ, సలాది సందీప్ కుమార్, టిడిపి నాయకులు సురపనేని చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా పనిచేసి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు సమిష్టిగా పని చేసి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ పట్టణం ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా జీజీహెచ్ అభివృద్ధి కమిటీకి నూతనంగా నియమితులైన గౌరవ సభ్యులు, వివిధ విభాగాల వైద్య అధికారులు హాజరయ్యారు. మెడికల్ ఎక్యుప్మెంట్, సివిల్ వర్క్, అంతర్గత రహదారుల నిర్మాణం, కొత్త వాటర్ ట్యాంకు నిర్మాణం, పార్కింగ్ ప్రదేశం, స్ట్రక్చర్స్, ర్యాలీలు, ఎన్టీఆర్ ఆరోగ్య సేవలు ద్వారా అందిస్తున్న వైద్య సేవల వివరాలు, ఎంఆర్ఐ స్కానింగ్‌కు ఫిలిమ్స్, ఫైర్ సేఫ్టీ ఎక్యుప్మెంట్, మున్సిపల్ వాటర్ పైప్ లైన్లు వంటి ప్రధానాంశాలకు ఈ సమావేశంలో కమిటీ చర్చించింది.

జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ వార్డుల్లో పనిచేస్తున్న వైద్యులు ఇతర సిబ్బంది హాజరు, ఓపి, మందులు ఇచ్చే కౌంటర్ల దగ్గర రద్దీ లేకుండా చూడటం, వార్డుల్లో నిరంతర పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జీజీహెచ్ లోని మౌలిక సదుపాయాలు కలప్పనకు ప్రభుత్వానికి నివేదిక పంపించడంతోపాటు



వివిధ సంస్థల సామాజిక బాధ్యత కింద, నిధులు సమకూర్చుకొని జీజీహెచ్ అభివృద్ధికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. నూతనంగా నియమితులైన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు సమిష్టిగా పని చేసి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ..ఉమ్మడి తూర్పుగోదావరి పశ్చిమగోదావరి విశాఖపట్నం జిల్లాలో నలుమూలల నుంచి నిత్యం అధిక సంఖ్యలో ప్రజలు జీజీహెచ్ ద్వారా వైద్య సేవలు పొందుతున్నందున జీజీహెచ్ మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. ఇదివరికే జీజీహెచ్ ను సందర్శించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తన దృష్టికి కొన్ని సమస్యలు వచ్చాయని ఎంపీ తెలిపారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో జీజీహెచ్ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయడం జరుగుతుందన్నారు.

ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ జిల్లాలో అన్ని అభివృద్ధి కార్యక్రమాల కంటే ఆసుపత్రి అభివృద్ధి ఎంతో ముఖ్యమైనదన్నారు. కాకినాడ ఎంపీ ల్యాండ్స్ నిధులు అత్యధికంగా కేటాయించాలన్నారు. ఆసుపత్రిలో 500 పడకల ఎంసీహెచ్ బ్లాక్ భవనాలు నిర్మాణానికి 2014లో ప్రభుత్వము అనుమతి ఇవ్వడం జరిగిందని ప్రభుత్వం మారిన తర్వాత అవి నిలుపుదల అయిపోయాయని, ఆర్ఎంసీలో చదువుకుని డాక్టర్లు అయిన వారు పూర్వ విద్యార్థులు అందరూ రూ.40 కోట్లతో భవనాలు నిర్మించాలని నిర్ణయించారని వారందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎస్.లావణ్య కుమారి, డీఎంఅండ్ హెచ్వో డా. జె.నరసింహ నాయక్, డిసిహెచ్ఎస్ ఎన్.స్వప్న, జీజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్.శ్రీధర్, ఏపీ ఎంఎస్ఐడీసీ ఈఈ సీహెచ్ రత్నరాజు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ కర్త డా.పీ.రాధాకృష్ణ,ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు అమన్ జైన్, అడగాలా శివ, ఇంటి గంగా రాజేష్, వి.ఉమామహేశ్వరి, ఎం.లక్ష్మణమూర్తి, డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, అడ్డగర్ల శివ, జీజీహెచ్ వివిధ విభాగాల అధిపతులు, ఇతర వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడికి ఆర్థిక సహాయం అందజేత



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ప్రమాదంలో గాయపడి ఇంటివద్దే ఉంటున్న యువకుడికి దాతల సహాయంతో సేకరించిన డబ్బులను అందజేసారు దుర్గాదేవి. వివరాల్లోకి వెళ్తే.. మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలోని జాతీయ రహదారి చెంతనున్న నెక్కంటి కాలనీకి చెందిన దునబోయిన ఆనంద్ బాబు ఇటీవల ట్రాక్టర్ తిరగబడి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స చేయించుకున్న ఆనంద్ బాబు ఇంటి వద్ద మంచంపైనే ఉంటున్నారు. యువకుని తల్లి రమణ గ్రామానికి చెందిన జనసేన పార్టీ వీర మహిళ, మనం ట్రస్ట్ రావులపాలెం ఇంచార్జి గంద్రోతు దుర్గాదేవిని సాయం అర్థించారు. ఈమె పలువురు దాతల సహాయంతో సేకరించిన సొమ్ము 10,950 రూపాయలను చికిత్స కోసం శుక్రవారం బండారుకాలనీలో ఆనంద్ బాబు కుటుంబ సభ్యులకు ఆమె అందజేశారు. ఈ సంధర్భంగా వీరు మాట్లాడుతూ సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

## ఖండవల్లి హైస్కూల్లో బాలికల దినోత్సవం



**పెరవలి, మేజర్ న్యూస్ :** జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జనవరి 24వ తేదీ శుక్రవారం పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఖండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరోగ్య సిబ్బందిచే బాలికలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా పెరవలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఏ ఎస్ కృష్ణవేణి పాఠశాల విద్యార్థినిలకు ఆరోగ్య సూత్రాలు ఆహార నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాతీయ బాలికల దినోత్సవ నినాదము బాలికలను ప్రోత్సహిద్దాం వారి భవిష్యత్తును మెరుగుపర చుదాం అని విద్యార్థినులచే నినాదాలు ఇప్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఆరోగ్య సిబ్బంది మాధురి, ఏఎన్ఎం రాణి రత్నకళ, ఏఎన్ఎం సరస్వతి మరియు ఆశా కార్యకర్తలు పాఠశాల విద్యార్థినులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పోషణవాటిక ద్వారా ఆకుకూరలు పంపిణీ



పెరవలి, మేజర్ న్యూస్ : కాపవరం గ్రామంలో స్థానికంగా ఉన్న మూడు అంగన్వాడీ కేంద్రాలు కలిపి పోషణ వాటిక ఏర్పాటు చేసి వివిధ రకాలైన ఆకుకూరలు, కూరగాయలు, దుంపజాతి, ఔషధ మొక్కలను, రసాయనాలు వాడకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ద్వారా పండించి ఆ ఉత్పత్తులను జనవరి 24వ తేదీ శుక్రవారం గ్రామంలోని మూడు అంగన్వాడీ కేంద్రాలకు చెందిన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పెరవలి ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాపవరం అంగన్వాడి టీచర్స్ కన్యాకుమారి, విజయలక్ష్మి, విజయకుమారి లతోపాటు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి స్కూలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## గోదావరి జలాలను శుద్ధిచేసి అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

– ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలకు గోదావరి జలాలను శుద్ధిచేసి అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కొవ్వూరులోని సత్యవతి నగర్ ప్రజలకు మంచినీరు అందించడంలో భాగంగా 4.7 లక్షల వ్యయంతో మంచినీటి పైప్లైన్ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టణంలోని సత్యవతి నగర్ కాలనీలో ప్రజలు త్రాగునీరుకు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 4.7 లక్షలు వ్యయంతో వాటర్ పైప్లైన్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సత్యవతి నగర్ ప్రజలు కులాయి కనెక్షన్లకు అర్జీలు పెట్టుకోవాలని తక్షణమే మంచినీటి కొళాయి కనెక్షన్లు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సూరపనేని చిన్ని, కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ, తెలుగుదేశం సీనియర్ నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ టీవీ.రామారావు, జనసేన పట్టణ అధ్యక్షులు దేగల రాము, పట్టణ మహిళా అధ్యక్షులు నవ్య మున్సిపల్ సిబ్బంది సత్యవతి నగర్ నివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ బాలికా దినోత్సవం

– ఆడపిల్లల కలలను సాకారం చేయడానికి పాటుపడదాం
– డాక్టర్ అడ్డాల



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం, ఉమెన్ గ్రీవెన్సెసెల్, ఐ డి ఎ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. సమాజంలో ఆడపిల్లలు అభివృద్ధి బాటలో పయనించి, అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి, తద్వార సమాజ పురోగతి సాధించాలి. ఆడపిల్లలు ఏ రంగంలోను తక్కువ కాదని వారిని కాపాడినట్లయితే అమ్మను కాపాడినట్లే అనే సంకల్పంతో ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో జాతీయ బాలికా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయ బాలిక దోనోత్సవంగా 2009 నుండి నిర్వహిస్తున్నారని, బాలికలకు అవసరమైన విద్యా వైద్యాన్ని అందించడం, తగిన సౌకర్యాలు కల్పించడం, వారి అభివృద్ధికై కృషి చేయడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. సమాజంలో ఆడపిల్లలే అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని, వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం చేస్తున్న స్త్రీ, శిశు సంక్షేంమం, అభివృద్ధి కార్యక్రమాలను, పథకాల పై అందరికి అవగాహన ఉండాలని అన్నారు. అనంతరం ఇటీవల వికసిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్ 2025 పోటీల్లో జాతీయస్థాయిలో పాల్గొన్న ఎస్ అను భార్గవిని డాక్టర్ అడ్డాల సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, ఐ గౌరీ ప్రియ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జీ తెలుగు సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం జనవరి 27న ప్రారంభం




– సోమవారం – శనివారం వరకు మధ్యాహ్నం 2:30 గంటలకు

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జీ తెలుగు ఛానల్ ఆరంభం నుంచి ఆసక్తికరమైన అంశాలతో, ఆకట్టుకునే కాన్సెప్ట్లతో ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలను అందిస్తూ తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచుతోంది. ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్తో ఆకట్టుకుంటోన్న జీ తెలుగు మరో కొత్త సీరియల్తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం జనవరి 27న ప్రారంభం కానుంది. బాధ్యతలు, బంధాలే ప్రధానంగా సాగే అందమైన ప్రేమకథ ఎన్నాళ్లో వేచిన హృదయం సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2:30 గంటలకు, మీ జీ తెలుగులో !

ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ త్రిపుర (తన్వియ) అనే ఒక స్కూల్ టీచర్, వ్యాపారవేత్త అయిన బాలకృష్ణ(చందు గౌడ) మధ్య సాగే కథతో రూపొందుతోంది. కారు ప్రమాదంతో మానసిక వైకల్యానికి గురైన బాలకృష్ణ ఆరోగ్యం బాగుపడేందుకు అతణ్ని రామాపురం తీసుకొస్తారు. కుటుంబ బాధ్యతలతో సాగుతున్న త్రిపుర జీవితం బాలతో ఎలా ముడిపడుతుంది..? బాల ఆరోగ్యం బాగుపడేందుకు త్రిపుర ఏం చేసింది..? ఇద్దరి జీవితాల్లో వచ్చే సమస్యలేంటి..? అనే విషయాలు తెలుసుకోవాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ని మిస్ కాకుండా చూసేయండి ! ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథతో తెరకెక్కుతున్న ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులకు రెట్టింపు వినోదం అందించేందుకు సిద్ధమైంది. చందు గౌడ, తన్వియ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ముంతాజ్, లక్ష్మణ్, ఉమ, కౌశల్, ప్రసాద్, కరాటే కల్యాణి, విశ్వ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ మీరూ తప్పక చూడండి..!

## చదువుకు ప్రాధాన్యతనిస్తూ బాల్య వివాహాలకు దూరంగా ఉండండి - సిడిపిఓ దేవమణి

– ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలో వివిధ బాలికల పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక సిడిపిఓ ఎల్ దేవమణి ఆధ్వర్యంలో రాజవొమ్మంగి జడ్పీ హైస్కూల్ నందు సింగంపల్లి ఆశ్రమ బాలికల పాఠశాల జడ్డంగి ఆశ్రమ బాలికల పాఠశాల నందు జాతీయ బాలికల దినోత్సవంనిర్వహించారు. బాలికలయొక్క ఉజ్వల భవిష్యత్ నిమిత్తం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా వారి కలలను సాకారం చేసుకోవాలని, బాగా చదువుకొని, ఆడ, మగ అనే బేధం లేకుండా పురుషులతోసమానంగా స్త్రీలుఅన్ని రంగాలలో ముందు ఉండడడానికి విద్యలో రాణించి, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ధైర్య%శీ% గా ముందడుగు వేయాలని అలానేవారి యొక్క హక్కులు, చట్టాలు, హెల్ప్ లైన్ నంబర్స్ సిడిపిఓ దేవమని వివరించారు..18 ఏళ్ళు నిండకుండా ఆడపిల్లలు వివాహం చేసుకోకూడదని, ఎక్కడైనా అలా జరుగుతున్నట్లయితే ప్రభుత్వ అధికారులకు తెలియజేయాలని , మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, వ్యకగత పరిశుభ్రత పాటించాలని తదితరవి సిడీపీఓ వివరించారు... ఈ కార్యక్రమం లోఐసీడీస్ సూపర్ వైజర్లు పి అరుణ లత, ఎన్ నాగ జయలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, స్థానికమహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడంలో డ్రైవర్ అభినందనీయుడు



– కొవ్వూరు ఆర్టీసీ డిపో మేనేజర్ వై.వి.వి.ఎన్. కుమార్

**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడంలో డ్రైవర్ అభినందనీయుడని కొవ్వూరు ఆర్టీసీ డిపో మేనేజర్ వై.వి.వి.ఎన్. కుమార్ అన్నారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్యారేజ్ లో డ్రైవర్స్ డే దినోత్సవం సందర్భంగా ఆర్టీసీ డ్రైవర్లకు రాజమండ్రి బృందావన్ ఈవెంట్స్ వారి సహకారంతో ప్లాస్క్ లను, పువ్వులను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొవ్వూరు మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ డి.శివప్రసాద్, కొవ్వూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.విశ్వం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ప్రయాణంలో డ్రైవర్ ప్రాముఖ్యత కీలకమైనదని ఎటువంటి ఒత్తిడిలకు గురికాకుండా ప్రయాణికుల క్షేమమే లక్ష్యంగా డ్రైవర్ పనిచేయాలన్నారు.మద్యం మత్తుపదార్థాలు లాంటి దురాలవాట్లను దూరంగా పెట్టి ప్రయాణికులను వారి గమ్యాలకు సురక్షితంగా చేర్చడంలో డ్రైవర్ బాధ్యత కలిగి ఉంటారని అటువంటి డ్రైవర్లను అభినందించుకోవడం ఎంతో సంతోషిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి బృందావన్ ఈవెంట్స్ ఆర్గనైజర్ భాను ప్రకాష్, మెకానికల్ సూపర్వైజర్ సునయన, అసిస్టెంట్ మెకానికల్ సూపర్వైజర్ ఎస్.కె మౌలాలి, ఆర్టీసీ డ్రైవర్లు గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు వికలాంగులకు దుప్పట్లు, చీరలు పంపిణీ



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** తాంద్ర పాపారాయుడు వర్ధంతి సందర్భంగా శుక్రవారం బ్రహ్మనాయుడు వెలమ యూత్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆధపు రెడ్డి శ్రీనివాసరావు (బ్రహ్మనాయుడు) తాంద్రపాపారాయుడు విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వర్ధంతి సందర్భంగా పేదలకు వికలాంగులకు దుప్పట్లు మరియు చీరలు పంచడం జరిగింది.ఈ దుప్పట్లు పంపిణీకి డోనర్‌గా ఆధపరెడ్డినాగమణి వ్యవహరించారు. సందర్భంగా బ్రహ్మనాయుడు వెలమ యూత్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆధపు రెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ 1757 సంవత్సరం జనవరి 24వ తారీఖున బొబ్బిలి యుద్ధం జరిగింది ఆ యుద్ధంలో తాంద్ర పాపారాయుడు గారికి బొబ్బిలి కోట మీదకి యుద్ధంకు వస్తున్నామని తెలియజేయకుండా రాజాంకోట మీదికి యుద్ధం వస్తున్నామని ఫ్రెంచ్ గవర్నర్ మరియు విజయనగర మహారాజు గారి ఇద్దరూ కూడా చెప్పారు కానీ వీరు బొబ్బిలి కోట మీదికి దండయాత్రకి వచ్చారు దీని కారణంగా అక్కడ రంగారావు మరియు చిన్న వెంగళ రాయుడు మరియు అనేకమంది స్త్రీలు తన ప్రాణ త్యాగాలు చేశారు అంత మంది రాజుల ప్రాణ త్యాగాలు చూసి తాంద్రపాపారాయుడు గారు చలించి పోయారు హుటాహుటిన బొబ్బిలి చేరుకొని వీరమరణం పొందిన పెద రంగారావు చిన్న వెంగళ రాయుడు అనేక స్త్రీలు మరణాలు చూసి తట్టుకోలేక విజయనగర మహారాజుని కండ ఖండాలుగా నరికేశారు దాని తర్వాత ఆయన కూడా ప్రాణత్యాగం చేసుకున్నారు అందుకే జనవరి 24 తారీకున బొబ్బిలి వీరులకు తాంద్రపా పారాయుడు గారికి నివాళులర్పించడం జరుగుతూ వస్తుంది . ఈ కార్యక్రమంలో వెలమ సంఘం ఉపాధ్యక్షులు ధర్మవరపు కృష్ణ రావాడ మధుసూదన్ రావు మాజీ కౌన్సిలర్ నక్క జానకి రామయ్య గేదెల రమణ ధర్మవరపు సీతారామయ్య ధర్మవరపు చందర్రావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులో యాక్షన్ టీం కమాండర్ అరెస్ట్




చింతూరు, మేజర్ న్యూస్ : అల్లూరి జిల్లా చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కల్లేరు గ్రామ శివారు కల్లేరు పంచాయతీ అటవీ ప్రాంతంలో ఏసీఎం క్యాడర్ యాక్షన్ టీం కమాండర్ కొంట ఏరియా కమిటీ మావోయిస్టు పార్టీకి చెందిన కొవ్వాసి సోమడ అలియాస్ ముఖేష్‌ను చింతూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పాత్రికేయుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి. కొవ్వాసి సోమడ అలియాస్ ముఖేష్ (33) అనే మావోయిస్టు యాక్షన్ టీం కమాండర్ పట్టుపడ్డారని, ఇతను సుకుమా జిల్లా ఛత్తీస్‌గడ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా తెలియజేశారు. 2016 వరకు పార్టీ మెంబర్‌గా పని చేశాడని తెలియజేశారు. సెప్టెంబర్ 2016 సంవత్సరంలో మడకం నంద ఆధ్వర్యంలో బోరలంక అటవీ ప్రాంతంలో పదిరోజులపాటు జరిగిన మెరిట్ ట్రైనింగ్‌లో పాల్గొన్నారు అని తెలిపారు. ఇతనిపై రెండు నుండి మూడు లక్షల వరకు రివార్డు ఉంటుందని తెలియజేశారు. ఆంధ్ర ఒడిస్సా పోలీసులు సంయుక్తంగా నిర్వహిస్తున్న కూంబింగ్ నేపథ్యంలో మందు పాత్ర పేల్చి హతమార్చాలనే ఉద్దేశంతో సోమడ, మావోయిస్టు పార్టీ నాయకులు సానుభూతిపరులు కలసి వెళ్తుండగా కొవ్వాసి సోమడ తన చేతిలో ఉన్న క్యాన్‌తో పోలీసులకు పట్టుపడ్డాడని తెలియజేశారు. ఆంధ్ర ఒడిస్సా పోలీస్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న కూలింగ్ నేపథ్యంలో ఏరియా డామినేషన్ జరుగుతుందని ఎస్పీ తెలిపారు. నిషేధిత మావోయిస్టు పార్టీకి ఎటువంటి సహాయ సహకారాలు అందించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

## ప్రభుత్వ పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి



**– ఎంపీపీ గొల్లపల్లి**

**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నిర్వహించే పశుసంవర్ధక శాఖ ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి సూచించారు. శుక్రవారం ఏలేశ్వరం మండలం పెద్దనపల్లిలో ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యులు వరుపుల సత్య ప్రభా రాజ ఆదేశాలు మేరకు పశు-సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు ప్రారంభించిన కాకినాడ జిల్లా ఎంపీపీల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏలేశ్వరం మండలం గొల్లపల్లి బుజ్జి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాష్ టీడీపీ నాయకులు సుంకర సత్తిబాబు మాజీ ఎంపీటీసీ సభ్యులు బుద్ధ ఈశ్వరావు మండల వెట్నారీ డాక్టర్ వరలక్ష్మి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనుల పరిశీలన



**– నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన నగరపాలక సంస్థ కమిషనర్ భావన**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కారానికి, పారిశుధ్య పనుల తనిఖీల్లో భాగంగా కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన శుక్రవారం తెల్లవారుజాము నుంచి పలు ప్రాంతాల్లో పర్యటించారు. నగరంలోని రామారావుపేట నాగేశ్వరరావు వీధి, చీడిలపొర మెయిన్ డ్రెయిన్, ఉప్పుటేరును పరిశీలించారు. ఆ డ్రెయిన్‌ను ఎలా శుభ్రపరుస్తున్నదీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుంచి దుమ్ముల పేట చేరుకున్న కమిషనర్ భావన ఐఏఎస్ అక్కడ గార్బేజ్ కలెక్షన్ ఎక్స్‌లేటర్‌ను పరిశీలించారు. మరమ్మతుకు గురైన ఎక్స్‌లేటర్ పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట ఎంహెచ్‌ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రెడాయి ప్రాపర్టీ షో ప్రారంభోత్సవ కార్యక్రమం

**– పాల్గొన్న ఎంపి ఉదయ్, ఎమ్మెల్యే నానాజీ, కౌడ ఛైర్మన్ రామస్వామి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** సొంత ఇంటి కలను సాకారం చేసుకునే వారంత తప్పక క్రెడాయి కాకినాడ శాఖ ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షోను తిలకించి వారి కలల సౌధం నిర్మించుకోవాలని కాకినాడ ఎం.పి. తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కౌడ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) పేర్కొన్నారు. కాకినాడ ఎస్.ఆర్.ఎం.టి ఫంక్షన్ హాల్లో కాకినాడ క్రెడాయి శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న క్రెడాయి ప్రాపర్టీ షో ప్రారంబోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి క్రెడాయి కాకినాడ శాఖ చైర్మన్ నెక్కంటి శ్రీనివాస్ స్వాగతం కలికారు. క్రెడాయి కాకినాడ ప్రెసిడెంట్ విజయకృష్ణ అద్యక్షత వహించగా కాకినాడ ఎం.పి. తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ముఖ్య అతిధిగాను కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) విశిష్ట అతిధిగాను, కౌడ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు ), క్రెడాయి స్టేట్ బాడి సభ్యులు గౌరవ అతిధులుగా పాల్గొన్నారు. ప్రాపర్టీ షోను ముఖ్యఅతిధులు ఎం.పి. తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కౌడ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) రిబ్బన్ కత్తిరించి జ్యోతిప్రజ్వలన చేసికార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాయి నాయకులు సభ్యులు అతిధులకు ప్రాపర్టీ షోలో ఏర్పాటు చేసిన స్టాల్సును చూపించగా స్టాల్స్ ప్రతినిధులు వారి వారి ప్రాడెక్టు,






అపార్ట్మెంట్స్, ప్లాట్స్, విల్లాస్ వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా క్రెడాయి స్టేట్ ప్రెసిడెంట్ వై.వి.రమణరావు, స్టేట్ జనరల్ సెక్రటరీ బాయన శ్రీనివాసరావు, క్రెడాయి ప్రెసిడెంట్ విజయకృష్ణ, జనరల్ సెక్రటరీ టి.వి.రమణరావు మాట్లాడుతూ గృహ నిర్మాణం చేసుకునేవారికి అవసరమైన మెటీరియల్స్ కోసం ఎక్కడకి వెళ్ళనవసరం లేకుండా అన్ని కంపెనీల ప్రాడెక్ట్స్, బిల్డింగ్ మెటీరియల్స్, టైల్స్ ఎలక్ట్రికల్ & ప్లంబింగ్ ఫిటింగ్స్, హెూమ్ డెకరేటివ్ ఐటమ్స్, లోన్స్, పైనాన్స్ ఒకేచోట లభించే విధంగా బ్యాంకర్స్‌ను రపించి క్రెడాయి ప్రతి ఏటా ప్రాపర్టీ షోను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా క్రెడాయి నాయకులు నెక్కంటి శ్రీనివాస్, విజయకృష్ణ, టి.వి.రమణరావు ప్రారంబోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అతిధిదులకు నగర ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రాపర్టీ షోకు విచ్చేసే విజటర్స్కి ప్రతిరోజు లక్కిడిప్ నిర్వ హించి బహుమతులు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రాపర్టీ షోలో రంగురంగుల పూల, మొక్కలు, గార్డెన్‌కు సంబంధించిన స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో క్రెడాయి కార్యవర్గం సభ్యులు రాయుడు, ప్రసన్న, రాంబాబు, పురం రాంబాబు, పలువురు క్రెడాయి సభ్యులు పాల్గొన్నారు.

## సిహెచ్సీకి ఏసీ యూనిట్ బహుకరణ




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పెద్దాపురం నియోజవర్గం బిజెపి కన్వీనర్ విత్తనాల వెంకటరమణ సామర్లకోట గవర్నమెంట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు ఏసీ యూనిట్‌ను అందజేశారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పెద్దాపురం ఎమ్మెల్యే, నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని వైద్యాధికారిని డా. అమల కు ఏసీ యూనిట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి పలువురు దాతలు ముందుకువచ్చి సహకారం అందించడం అభినందనీయం అన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది పట్ల స్థానిక ఎమ్మెల్యే, కూటమి నాయకులు చూపిస్తున్న ఆధారాభి మానలను వైద్యాధికారి డా. అమల కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గోలి వెంకట అప్పారావు చౌదరి, కుమారస్వామి, బదుగు శ్రీకాంత్, బలుసు వాసు, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, కంటే జగదీష్ మోహన్, నిమ్మకాయల కిరణ్, కాపవరపు కుమార్, తాతపూడి కృష్ణ బాబు, పలువురు బిజెపి నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## 26న మద్యం విక్రయాలు బంద్

**– ఎక్సైజ్ సిఐ అర్జునరావు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఈ నెల 26న రిపబ్లిక్ డే సందర్భంగా పెద్దాపురం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో పెద్దాపురం, జగ్గం పేట, గండేపల్లి మండలాల పరిధిలో గల అన్ని బ్రాందీ షాపులలో మద్యం విక్ర యాలు నిలిపివేయబడునని ఎక్సైజ్ సిఐ అర్జునరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఈ నెల 25వ తేది రాత్రి 10 గంటలకు బ్రాందీషాపులకు సీల్ వేసి, 27వ తేది ఉదయం 10 గంటలకు బ్రాందీ షాపులకు సీల్ తెరువబడునని సిఐ తెలిపారు.

## బాలికలకు విద్య, ఆరోగ్యంపై అవగాహన



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ఐసిడిఎస్ సిడిపిఓ జి.ఉష ఆదేశాల మేరకు శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కాంద్రకోట హైస్కూల్ నందు బాలికా దినోత్సవంపై అవగాహన కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎన్.ఉమాదేవి, ఎం.ఎస్‌కె.బేగంల ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా బాలికలకు, విద్య, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి విద్యార్ధులకు సూచించడంతో పాటు సమస్యలను ఎదుర్కొవడానికి అవసరమైన సూచనలు, హెల్ప్‌లైన్ నెంబర్లు, విద్యార్ధులకు తెలియజేయడం జరిగింది. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల జరిగే నష్టాలను వివరించారు. బాలికలను రక్షిద్దాం - బాలికలను చదివిద్దాం అనే నినాదంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానొపాధ్యాయులు ఎం.ఎస్.సి.మూర్తి, ఉపాధ్యాయులు ఎం.నాగశైలి, డి.లక్ష్మీ శైలజ, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రసన్న కుమారి, రామచంద్ర, వెంకటలక్ష్మీ, సునందదేవి, సత్యవేణి, విద్యార్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేనకు ఈసీ గుర్తింపుపై హర్షణీయం

**– జనసేన జగ్గంపేట ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్**



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** కేంద్ర ఎన్నికల సంఘం జనసేనను ఆంధ్రప్రదేశ్‌లోని గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో చేర్చి గాజుగ్లాసు గుర్తును రిజర్వ్ చేయడం హర్షణీయమని జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. శుక్రవారం జరిగిన ఒక ప్రయివేట్ కార్యక్రమంలో విలేకరులు దీనిపై తుమ్మలపల్లి రమేష్ ను అడగ్గా ఆయన తన అభిప్రాయాన్ని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో వంద శాతం విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన రికార్డు సాధించిందన్నారు. పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాలతో పాటు రెండు లోక్ సభ స్థానాల్లో విజయం సొంతం చేసుకుందన్నారు. ఈ క్రమంలో గుర్తింపు పొందిన పార్టీగా నిలిచి గాజుగ్లాసు గుర్తును పొందడంపై రాష్ట్ర వ్యాప్తంగా జనసైనికులు సంబరాలు చేసుకున్నారన్నారు. తమ అధినేత పవన్ కల్యాణ్ కు పార్టీ అంటే తల్లి వంటిదన్నారు. జనసేన ఏదొక పార్టీలో విలీనమైపోతుందని రాష్ట్ర వ్యాప్తంగా అభిప్రాయపడ్డప్పటికీ పవన్ కల్యాణ్ ముందుండి పదేళ్లు పార్టీని నడిపించి కూటమి ప్రభుత్వాన్ని నెలకొల్పి గేమ్ ఛేంజర్ గా నిలిచారన్నారు.

## మున్సిపల్ ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా మహేష్



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘ మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా (ఇన్‌చార్జి) వి.మహేష్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన పురపాలక సంఘంలో హెల్త్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన ఆదినారాయణ అనారోగ్య కారణంగా సెలవుపై వెళ్ళడంతో ఇన్‌చార్జి శానిటరి ఇన్‌స్పెక్టర్‌గా వి.మహేష్‌కు మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి బాధ్యతలు అప్పగించారు.

## చారిత్రక సంపద కలిగిన కందుకూరి వీరేశలింగం జన్మ గృహాన్ని పర్యటక ప్రదేశంగా అభివృద్ధి చేయ్యాలి

**– ఆనాటి ఘటనలు కళ్ళకి కట్టినట్టు త్రీడి ఎఫెక్టు ప్రదర్శన ఏర్పాటు చెయ్యండి – కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** కందుకూరి వీరేశలింగం జన్మ గృహాన్ని చారిత్రిక జ్ఞాపకాలు, ఘటనలు భవిష్యత్ తరాలకు అందించటానికి అనువుగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అభివృద్ధి చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. స్థానిక వంకాయల వారి విధిలో ఉన్న సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు గారి జన్మ గృహాన్ని మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, ఆర్కియాలజీ సహాయ సంచాలకులు తిమ్మరాజు, కార్పరేషన్ అధికారులతో కలిసి వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, చారిత్రక నేపథ్యం, వారసత్వ సంపద కలిగిన కందుకూరి వీరేశలింగం పంతులు వారి జన్న గృహాన్ని అభివృద్ధి చేసి, సందర్శకులను ఆకట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చారిత్రక నేపథ్యం కలిగిన ఈ గృహాన్ని ఆనాటి స్మృతులు చెక్కు చెదరకుండా అభివృద్ధి పనులు చేపట్టడం ముఖ్యం అన్నారు. అదే సమయంలో ఈ గృహాన్ని సందర్శించడానికి వొచ్చే వారికీ ఆనాటి ఘటనలు అద్దం పట్టే విధంగా త్రీడి ఎఫెక్టు తో కూడిన ఒక ఫిల్మ్ డాక్యుమెంటరీ కూడా సిద్దం చేసి, ప్రదర్శించాలని స్పష్టం చేశారు. మండువా లోగిలిలో కూడిన ఈ చారిత్రక ఆధారాలు, ఆనాడు కందుకూరి వీరేశలింగం ఉపయోగించిన వస్తువులు, ప్రదేశాల్లో సజీవ సాక్ష్యం నిలిచే ఆకృతులలో అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. రాజమహేంద్రవరం ఒక పర్యటక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక రాజధానిగా తనదైన ముద్ర వేసుకున్న దృష్ట్యా జిల్లాలోని దర్శనీయ స్థలాలో కందుకూరి వీరేశలింగం వారి జన్మ గృహాన్ని సందర్శించే పర్యాటకులకు ఒక చక్కటి జ్ఞాపకంగా మిగిలి ఉండేలా పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్శనలో వితంతు వివాహ ఘట్టం, సమావేశ మందిరం, సమాలోచన మందిరం, వివేకా వర్ధిని పుస్తకం ముద్రణ యంత్రాన్ని, లైబ్రేరీ, నివాస ప్రాంతం, ప్రదేశాలను మునిసిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించి, అధికారులకి సూచనలను సలహాలను ఇవ్వడం జరిగింది. అక్కడ చేతి వ్రాతతో ఉన్న ప్రదర్శన ను తిలకించడం జరిగింది. మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ వివరాలు తెలియ చేస్తూ, పురావస్తు శాఖ, రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులతో చారిత్రక ఆధారాలు దెబ్బతినకుండా కాపాడుతూ, భవిష్యత్తు తరాలకు అందించటానికి అనువుగా ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యటన లో మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, ఆర్కియాలజీ సహాయ సంచాలకులు తిమ్మరాజు,ఆర్ ఎమ్ సి ఎస్ ఈ – జి. పాండురంగ రావు, ఆర్ ఎమ్ సి ఈ ఈ ఆలీ, ఈ ఈ మాధవి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెంటిలెటర్ పై ఉన్న కేబుల్ వ్యవస్థకు జీవం పోస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**– మంత్రి నారా లోకేష్, ఏపీ ఫైబర్ చైర్మన్ జీవీరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**



**ఆలమూరు, మేజర్ న్యూస్ :** ఎన్నో ఏళ్లుగా కేబుల్ ఆపరేటర్లు పడుతున్న ఇబ్బందులను గుర్తించి సమస్యను పరిష్కరించ బోతున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఏపీ ఫైబర్ చైర్మన్ జీవి రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేబుల్ ఆపరేటర్లందరూ రుణపడి ఉంటామని కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం కేబుల్ ఆపరేటర్ల అసోసియేషన్ పేర్కొన్నారు. మండల పరిధి నర్సిపూడిలో జరిగిన సమావేశంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఏపీ ఫైబర్ చైర్మన్ జీవి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పసలపూడి సీతారామయ్య మాట్లాడుతూ కేబుల్ ఆపరేటర్ల పై ఉన్న రూ.100 కోట్లు పెనాల్టీలను రద్దుచేసి, ప్రతి నెల సెటాప్ బాక్స్ పై వసూలు చేస్తున్న రూ. 59 ల అద్దె విధానాన్ని ఉపసంహరిస్తున్నట్లు వారు ప్రకటించడం వెంటిలెటర్ పై ఉన్న కేబుల్ వ్యవస్థకు జీవం పోసినట్లే అవుతుందని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్రంలోని కేబుల్ వ్యవస్థకు పూర్వ వైభవం ప్రారంభమైందని వారు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే అంచలంచలుగా సెటప్ బాక్స్ లను కేబుల్ ఆపరేటర్లకు అందజేయనున్నట్లు ప్రకటించడం శుభదాయకమని, ఇక రాష్ట్రంలో కేబుల్ వ్యవస్థకు మంచి రోజులు వస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషివల్లే ఏపీ ఫైబర్ పునర్జీవం పోసుకుంటుందని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కేబుల్ ఆపరేటర్ అధ్యక్షుడు మద్దిరెడ్డి మాణిక్యాలరావు, వంటిపల్లి సురేష్, మల్యాల శ్రీనివాస్, దియ్యన పెదకాపు, చెల్లబోయిన నాగేశ్వరరావు, ఈతా పెదకాపు, దూలం ప్రవీణ్, గుత్తుల రాజు పాల్గొన్నారు.


## కోరమాండల్ ఇంటర్నేషనల్‌చే హమాలీ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** హమాలీ కార్మికులు మరియు వారి కుటుంబాల ఆరోగ్యం మరియు సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే ప్రయత్నంలో భాగంగా ప్రముఖ ఎరువుల సంస్థ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, విజయవాడలోని ఈఎస్ఐ హాస్పిటల్ మరియు అమలాపురంలోని కిమ్స్ హాస్పిటల్‌ల సహకారంతో వైద్య శిబిరాన్ని విజయవాడ రీజనల్ బిజినెస్ హెడ్ కే.ఎస్.ఆర్ చక్రవర్తి పేర్కొన్నారు. శుక్రవారం సామర్లకోట షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో హామలీలకు,లారీ ఓనర్స్ మరియు వర్కర్స్ కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి మందులు అందజేశారు. నీ వైద్య శిబిరంలో సుమారు 300 మందికి షుగర్, బిపి, కంటి సమస్యలు, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్ మరియు డేర్మటాలజీ తదితర వైద్య పరీక్షలను నిర్వహించినట్లు నిర్వహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ కే సుధాకర్, అగ్రికల్చర్ ఆఫీసర్ సత్య, లారీ ఓనర్స్ అధ్యక్షులు పి దుర్గాప్రసాద్, వైద్యాధికారులు హుస్సేన్, జ్యోతి, జయరాం, ఓంశాంతి ప్రోప్రైటర్ ఎం కృష్ణంరాజు, హెచ్‌ఆర్ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌ఐసి ఏజెంట్ల యాప్ డే...

**– ఘనంగా ఏజెంట్ల వృత్తి పరిరక్షణ దినం**
**– పిఠాపురం ఎల్‌ఐసి కార్యాలయంలో సంబరాలు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** 24 జనవరి దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 14 లక్షల మంది ఎల్.ఐ.సి.ఏజెంట్లు యాప్ డే అనగా ఏజెన్సీ ప్రొఫెషన్ ప్రొటెక్షన్ డే, ఏజెంట్ల వృత్తి పరిరక్షణ దినం ఘనంగా నిర్వహించారు. పిఠాపురం ఎల్.ఐ.సి. ఆఫీస్ లో ఏజెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ సెక్రటరీ కె.వి.వి. సత్యనారాయణ కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సుమారుగా 80 సంవత్సరాల క్రితం అనగా 24 జనవరి 1945 వ సంవత్సరంలో దివంగత ఎస్.ఎస్.ఆలీ అధ్యక్షతన కోల్ కతాలో ఏజెంట్ల హక్కుల పరిరక్షణ కోసం వృత్తి రీత్యా ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు దేశావ్యాప్తంగా ఉన్న ఏజెంట్లంతా సంఘటితం కావాల్సిన అవసరం ఉందని యూనియన్ ఏర్పాటుకి బీజం వేయడం జరిగింది. ఆనాటినుంచి నేటివరకు 24 జనవరి ఏజెంట్ల వృత్తి పరిరక్షణ దినం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని కార్యదర్శి కె.వి.వి. సత్యనారాయణ తెలిపారు. అనంతరం యాప్ డే సందర్భంగా... కె. బెన్నయ్య అనే సీనియర్ ఏజెంట్ ని సత్కరించారు. ఈ కార్యక్రమం లో బి.ఎస్.ప్రకాశ రావు, ఎమ్మెస్. నారాయణ, కె.నాగేశ్వరావు, సిహెచ్.అప్పారావు, సిహెచ్. ప్రసాద రావు, బి.వినోద్ కుమార్, డి.ఎస్.ఆర్.మూర్తి, డి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్‌చే అభివృద్ధి పనుల పరిశీలన



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మఠం సెంటర్ నుంచి 24వ వార్డు కొత్తూరు వీధిలో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య పరిశీలించారు. రహదారి నిర్మాణానికి ఉపయోగిస్తున్న మెటీరియల్ నాణ్యత, పనుల నాణ్యతను ఆమె పరిశీలించి కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో తెదేపా కౌన్సిలర్ బలుసు శ్రీనివాస్, తెదేపా పట్టణ అధ్యక్షులు అడబాల కుమారస్వామి, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్‌లు పనులను పరిశీలించి నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా పనులను చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఆసాదులు సిబ్బంది వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తకు ఆర్థిక సాయం అందజేత



ఆలమూరు, మేజర్ న్యూస్ : ఇటీవల మండలంలోని సంధిపూడి గ్రామానికి చెందిన ఖండవల్లి నాగేశ్వరరావు(47) అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ కుటుంబ సభ్యులకు గ్రామ జనసేన కార్యకర్తలు అండగా నిలిచారు. మృతుడు నాగేశ్వరరావుకు భార్య,ఒక కుమార్తె ఉన్నారు. సరైన నివాసము లేక పేదరికంలో జీవిస్తున్నారు. ఆ కుటుంబ సభ్యులకు జనసేన కార్యకర్తల సహకారంతో సమకూర్చిన 27500/- రూపాయల ఆర్థిక సాయాన్ని గ్రామ సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు, ఎంపిటిసి సభ్యులు తోలేటి సంతోషి అంజిబాబు ఆధ్వర్యంలో అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనసేన అధినేత,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలలో ప్రతి ఒక్కరము పనిచేస్తున్నామని, కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ అండగా ఉంటుందని, ఆర్థిక సాయం అందించడానికి ముందుకు వచ్చిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## కానూరు పీహెచ్సీ ఆధ్వర్యంలో బాలికా దినోత్సవం

**– డాక్టర్స్ కే. హేమరాజు, పి. తేజశ్రీ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**పెరవలి, మేజర్ న్యూస్ :** జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా జనవరి 24 వ తేదీ శుక్రవారం కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కాకరపర్రు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వైద్యాధికారి శ్రీమతి పి.తేజశ్రీ హైస్కూల్లో ఉన్న బాలికలకు ప్రతీ రోజు వారు తీసుకోవలసిన ఆహారపు అలవాట్లు గూర్చి మరియు రక్తహీనత రాకుండా తీసుకోవలసిన జాగ్రత్త, తీసుకోవలసిన ఆహారం గూర్చి, నెలసరి వచ్చినప్పుడు తీసుకోవలసిన వ్యక్తిగత శుభ్రత గూర్చి మరియు గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి, ఏజ్ ఎట్ మ్యారేజ్ విషయాలు మీద అవగాహన కలిగించినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కే. హేమరాజు, డాక్టర్ పి.తేజశ్రీ, సి హెచ్ ఓ. కే. జయమణి, యమ్ పి హెచ్ఈ ఓ.జి.సత్యేంద్రకుమార్, సూపర్వైజర్ కే. వి. నాగేశ్వరావు, మరియు ప్రధానోపాధ్యాయులు కే.యస్.ఆర్.చంద్ర మూర్తి మరియు వైద్య సిబ్బంది ఏయన్మ్., హెల్త్ అసిస్టెంట్ ఆశాలు పాల్గొన్నారు.

## బిఆర్కె క్యాలెండర్ ఆవిష్కరించిన వివేకానంద విద్యాసంస్థల అధినేత ఒమ్మి రఘురామ్



**– గొంతుకలేని వారి గొంతుక బి ఆర్ కె న్యూస్ ఛానెల్ : ఒమ్మి రఘురామ్**

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ప్రముఖ న్యూస్ ఛానల్ బిఆర్కె న్యూస్ 20 25 క్యాలెండర్ ను ప్రముఖ విద్యావేత్త,సరస్వతీ పుత్రులు,శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థల అధినేత ఒమ్మి రఘురామ్ ఆవిష్కరించారు. జగ్గంపేట వివేకానంద విద్యా సంస్థల ప్రాంగణంలో బిఆర్కె క్యాలెండర్ ఆవిష్కరించి బిఆర్కె రిపోర్టర్ బాపిరాజుకు వివేకానంద సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొంతుకలేని పేద ప్రజల గొంతుక బి ఆర్ కె న్యూస్ ఛానెల్ అని కొనియాడారు. ప్రజాస్వామ్యంలో మీడియాకు ప్రత్యేక స్థానం ఉందని, ఆ స్థానాన్ని పరిరక్షించు కుంటూ, అనునిత్యం సంచలన వార్తలు బ్రేకింగ్స్ చేస్తూ , ప్రజా పక్షాన ఉంటూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తన మీడియా ద్వారా తీసుకెళ్తున్న బిఆర్కె న్యూస్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్కె న్యూస్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రేక్షకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వివేకానంద సిబ్బంది పాల్గొన్నారు.

# ఎ

**– బాలికలు అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించిన పీవో**

**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవము ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు వ్యాసరచన పోటీ, డ్రాయింగ్ కంపిటేషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ విచ్చేసి బాలికలను ఉద్దేశించి ప్రసంగించారు. బాలికలు అందరు చక్కగా చదువుకుని అన్నీ రంగాల్లో రాణించాలని అదేవిధంగా విద్యార్థులు అందరు వారి య్నొక్క తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలని, క్రమశిక్షణతో జీవించాలని, మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాలలో గెలుపొందిన వారికీ బహుమతులు అందచేశారు.పాఠశాల గణిత, హిందీ, ఆంగ్ల ఉపాధ్యాయులతో పిల్లల యొక్క పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన బాలికలకు ఐటీడీఏ తరపున ప్రత్యేక బహుమతి అందిస్తానని ఈ కార్యక్రమంలో భాగంగా తెలిపారు. జిల్లా ఉపవైద్యాధికారి పి.పుల్లయ్య మాట్లాడుతూ



చదువుతో పాటు ఆరోగ్యం కూడా చాలా అవసరం అని, రక్తహీనత బారినపడకుండా పిల్లలే వారి తల్లిదండ్రులకు అవగాహన కలిగించేవిద్ధంగా ఉండాలని చెప్పారు. ఒకరికి ఒకరు సపోర్టుగా అంటూ తోటి వారికి సహాయం చేసే విధంగా ఉండాలని పిల్లలకు సూచించారు. అత్యున్నత స్థానాల్లో ఉన్న మహిళలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని, చదువుతోనే సాధికారత సాధించగలరని, సమాజంలో అసమానతలు తొలగాలి అంటే అందరూ బాలికలు ఉన్నత స్థానాల్లో ఉండే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సై రమేష్ బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో ఎవరు కూడా పర్సనల్ ఇన్ఫర్మేషన్, ఫోటోస్ షేర్ చెయ్యకూడదని, సమాజంలో బాలికలు, మహిళలు పైన జరుగుతున్న అటువంటి అన్యాయాలపైన అందరూ అవగాహన కలిగి ఉండాలని, వాటిని ఎదురించి పోరాడే విధంగా తయారువ్వాలని ఈ కార్యక్రమంలో భాగంగా తెలియజేసారు.

ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి మండల రెవెన్యూ అధికారి చిరంజీవి మాట్లాడుతూ బాలికలు ఎటువంటి ప్రలోభాలకు లోనవ్వకూడదని మంచి స్థాయిలో ఉండాలన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి విజయగౌరి మాట్లాడుతూ బాలికలందరు చదువు పైన శ్రద్ధ చూపించాలని, అత్యున్నత స్థానాల్లో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహ నిర్మూలన చట్టం 2006, న్యూట్రిషన్, పోస్కో చట్టం మొదలగు అంశాలపై బాలికలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలకృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలికా దినోత్సవం సందర్భంగా దంత వైద్య కళాశాల విద్యార్థుల ర్యాలీ

**పెదవేగి,మేజర్ న్యూస్ :** జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా సెయింట్ జోసెఫ్ దంత వైద్య కళాశాల విద్యార్థులు దుగ్గిరాల నుండి దంత వైద్య కళాశాల వరకు ప్లకార్డను పట్టుకొని బాలికల సాధికారతను, ప్రాధాన్యతను, ప్రాముఖ్యతను తెలుపుతూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెక్రటరీ కరస్పాండెంట్ రెవ. ఫాదర్. జి.మోజెస్, ప్రజాదంత వైద్య విభాగం హెచ్. ఓ.డి. డా.పావన సంధ్య బాలికల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడం జరిగింది. ప్రిన్సిపల్ డా.ఎన్ స్లీవరాజ్, కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రెవ. ఫాదర్ ఫెలిక్స్ ఎంతగానో ప్రోత్సాహించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాదంత వైద్య విభాగం స్టాఫ్, హౌస్ సర్జన్లు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి

**– ఎమ్మెల్యే మద్దిపాటి,గన్ని**

**భీమడోలు,మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పనతో పాటు, వారిని పారిశ్రామికవేత్తలు,వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సహాయ సహకారాలను అందజేస్తుందని, వాటిని సద్వినియోగపరచుకోవాలని గోపాలపురం శాసన సభ్యులు మద్దిపాటి వెంకటరాజు, టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు కోరారు. భీమడోలు జంక్షన్లో గల ప్రముఖ భోజనం హోటల్ శ్రీ రాజా హోటల్స్ అనుబంధంగా వారి కుటుంబ సభ్యులు భీమడోలు జంక్షన్లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వరలక్ష్మీ జ్యువెలర్స్, వెండి బంగారు ,నగల దుకాణాన్ని వారు శుక్రవారం ప్రారంభించారు. విక్రేతలుగా వ్యవహరించి తొలి వ్యాపార లావాదేవిని నిర్వహించారు. ఈ సందర్భంగా షాపు యజమాని సవలం రాముతో మాట్లాడారు. ఈ నేపథ్యంలో పలువురికి ఉపాధి కల్పించిన యజమానిని అభినందించారు. నాణ్యమైన వస్తువులు సకాలంలో తయారుచేసి వాటిని వినియోగదారులకు అందజేసి వారి ఆదరణాభిమానాలు పొందాలని కోరారు. కార్యక్రమంలో భీమడోలు సొసైటీ మాజీ అధ్యక్షులు గన్ని నాగగోపాలరావు, కరణం పెద్దిరాజు, దేవరపల్లి వీరాస్వామి చౌదరి, లంకా సత్తిబా బు, పుల్లయ్య నాయుడు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## వార్డులలో పర్యటించిన కమిషనర్

**నరసాపురం, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘం కమీషనర్ యం అంజయ్య శుక్రవారం పట్టణంలోని 3,7, 17 వ వార్డ్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణములో పారిశుద్ధ్య నిర్వహణ తనిఖీ చేశారు. 3 7.17వ వార్డు లలో కూడా తనిఖీ చేశారు. వార్డులలో శానిటేషన్ సరిగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. బస్టాండ్ ఏరియా శివాలయము నందు శానిటేషన్ ను పర్యవేక్షణ చేశారు.ప్రతి రోజు ప్రత్యేక శానిటేషన్ నిర్వహిం చాలని సచివాలయ వార్డు శానిటేషన్ %ఽ% ఎన్విరాన్మెంట్ సెక్రెటరీలను ఆదేశించారు. అనంతరం పురపాలకసంఘ పరిధిలో అన్నా కాంటిన్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిరోధించాలి : తహసిల్దార్ సుభాని



**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** సమాజంలో బాల్య వివాహాలు నిరోధించేందుకు కృషి జరగాలని తహసీల్దార్ సుభాని అన్నారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని ముదినేపల్లి, బొమ్మినంపాడు , వడాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలల్లో నిర్వహించారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో తాహసిల్దార్ సుభాని మాట్లాడుతూ బాలికలను విద్యలో,అన్ని రంగాల్లో రాణించేందుకు వారికి మానసిక, శారీరక , ఆరోగ్యవంతంగా ఉండేందుకు అవగాహన కల్పించాలన్నారు. బొమ్మినంపాడులో ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన,ముదినేపల్లిలో సూపర్వైజర్ ఝాన్సీ బాలికల తల్లిదండ్రులతో బాల్యవివాహాల వలన నష్టాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై రామకృష్ణ , ఎంఈఓ నరేష్ కుమార్ , హెచ్ఎం వై విజయకుమార్ , ఎంపీటీసీ డి చిరంజీవి, అంగన్వాడి కార్యకర్తలు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవల కోసం ఇంటింటా సర్వే

**– ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఇంటింటా సర్వే ఆశా వర్కర్ల ద్వారా నిర్వహించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో శుక్రవారం ఆశా కార్యకర్తల క్షేత్రస్థాయి ఆరోగ్య సేవలు పుస్తకం ఆశా వర్కర్లకు ప్రాజెక్ట్ అధికారి సింహాచలం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లో 19 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారి కోసం, అదేవిధంగా ఫీవర్ కేసులు గుర్తించేందుకు ఇంటింటా సర్వే ఆశా వర్కర్లు నిర్వహించేందుకు ప్రతీ కార్యకర్తకు సర్వే బుక్ అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ఏడు మండలాల్లో 605 మంది ఆశా వర్కర్లు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధులకు మందులు అందజేయాలని, అదేవిధంగా 9 నెలలు నిండిన గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ ఏడిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జి.శిరీష, ఏపీఓ జనరల్ డి.ఎన్.వి రమణ, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు, డిపిఎం అపర్ణ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

**ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులిస్తే కేసులు నమోదు ..**రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో అన్ని మండలాల పరిధిలోని మెడికల్ షాపులలో పెయిన్ కిల్లర్స్, యాంటీబయటిక్ మందులు రిజిస్టర్ డాక్టర్లు రాసిన ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇవ్వకూడదని, అలా ఇచ్చినా, ఎవరైనా మందులు అమ్మినా క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం పరిధిలోని ఏడు మండలాల్లో మెడికల్ షాపులలో ఎవరైనా యాంటీబటిక్, పెయిన్ కిల్లర్ మందులు ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మితే వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. అటువంటి వారిపై పోలీసు కేసులు నమోదు చేస్తామని ప్రాజెక్ట్ అధికారి హెచ్చరించారు.

## జాతీయ బాలికా దినోత్సవం



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు సీడీపీఓ పూర్ణిమ అధ్యక్షత న కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా పాల్గొన్న . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు కుమారి.టి .ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి కి ఒక లక్ష్యం ఉండాలని, విద్యార్థి లక్ష్యం వైపు మరల కూడదని తెలియజేసారు బాలికలు విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. తల్లిదండ్రులు బాలలపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని వారి బంగారు భవిష్యత్తు కు బాటలు వేయాలని చూసించారు.అదేవిధంగా బాలలు క్రమశిక్షణ తో విద్యా ను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు ఎవరైనా ఆకతాయిలు బాలలను లైంగిక వేధింపులకు గురి చేసిన బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్న ట్లు సమాచారం తెలిస్తే చైల్డ్ లైన్ 1098 లేదా పోలీసు 112 కి ఫోను చేసి సమాచారం అందించాలని తెలియజేసారు ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రోజెక్టు కో ఆర్డినేటర్ బి . శ్రీనివాసరావు మాట్లాడుతూ మనదేశంలో జాతీయ బాలిక ల దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24 న జరుపుకుంటున్నాము 2008 లో మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ సాకుగా తీసుకున్న చొరవ కారణంగా ప్రతి సంవత్సరం జాతీయ బాలిక దినోత్సవం నిర్వహిస్తున్నాము అని తెలియజేసారు ఈ సంవత్సరం థీమ్ “ఉజ్వల భవిష్యత్ కోసం బాలికల సాధికారత” అనే నినాదంతో మన సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్నా లింగ ఆధారిత వివక్ష గురించి బాలికలకు అండగా ఉంటామని అమ్మాయిలు కి 18 సం లు నిండ కుండా బాల్య వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పొక్సో చట్టం ప్రకారం అబ్బాయి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలుయజేశారు. అనంతరం జగ్గంపేట నియోజకవర్గం బాల్య వివాహ రహితంగా మార్చుదామని అంబేద్కర్ సాక్షిగా “నేను సైతం ?? అని అందరితో సంతకాలు చేసినారు, అనంతరం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ శ్రీనివాసరావు , వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పులి ప్రసాద్ ఎపిఎం బి . ప్రశాంతి, పీహెచ్ డాక్టర్ శ్రీరామ్, పీహెన్ లక్ష్మీ కాంతం సిహెచ్ సి ఎ లక్ష్మీ, మౌనిక ఇంఛార్జి హెచ్ఎం హస్రనా బేగం, సూపర్వైజర్లు సునీత,అమ్మాజీ,అంగన్వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, స్కూల్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపు డీలర్లకు కమిటీ ద్వారా ఇంటర్వ్యూలు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు సకాలంలో నిత్యావసర సరుకులు అందించేందుకు కృషి చేయాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ విజ్ఞప్తి చేశారు. రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో ఖాళీగా ఉన్న 34 రేషన్ షాపులకు నిబంధనలు ప్రకారం కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏజెన్సీలో ఖాళీగా ఉన్న 34 రేషన్ డీలర్ల షాపులకు కమిటీ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లో ఖాళీగా ఉన్న 34 రేషన్ డీలర్ల షాపులకు 308 మంది దరఖాస్తులు సమర్పించగా ఇందులో 305 మంది రేషన్ డీలర్ల రాత పరీక్షకు హాజరైనారని అదేవిధంగా పరీక్షకు హాజరై కమిటీ ద్వారా ఎంపికైన వారందరినీ రేషన్ డీలర్లుగా నియమించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా రాజవొమ్మంగి మండలంలో 9 రేషన్ డీలర్ షాపులు, అడ్డతీగల మండలంలో 2 రేషన్ డీలర్ షాపులకు, మారేడుమిల్లి మండలంలో 7 రేషన్ డీలర్ షాపులకు, రంపచోడవరం మండలంలోని 5 రేషన్ డీలర్ షాపులకు, దేవి పట్టణ మండలంలోని 5 రేషన్ డీలర్ షాపులకు, గంగవరం మండలంలోని నాలుగు రేషన్ డీలర్ షాపులకు అదేవిధంగా వై.రామవరం మండలంలోని 2 రేషన్ డీలర్ షాపులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇటువంటి అవకతవకలకు తావు లేకుండా కమిటీ ద్వారా క్షుణ్ణముగా ఒక్కొక్క అభ్యర్థికి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని సబ్ కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీలో ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు, సిడిపిఓ సంధ్యారాణి, మండల విద్యాశాఖ అధికారి యం.రామకృష్ణ, ఏఎస్ఓ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికా సంరక్షణ, పోషణ,విద్య అంశాలపై అవగాహన సదస్సు

**ఏలూరు,మేజర్ న్యూస్:** జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనం నందు ఉపాధ్యాయులు, విద్యార్థులకు ‘బాలికా సంరక్షణ, పోషణ,విద్య’ అంశాల పైన అవగాహన సదస్సును నిర్వహించినట్లుగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ తెలియజేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనం నందు ఏర్పాటు చేసిన ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని విద్యతో పాటు వారి ఆహారం, ఆరోగ్యం, సంరక్షణ పైన దృష్టి సారించాలని సూచించారు. తరచుగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని, అవసరమైన పక్షములో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కౌన్సిలింగ్ నిర్వహిస్తుందని తెలియజేశారు. అలాగే సమాజం అభివృద్ధి చెందుతున్నప్పటికీ, ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యం చేస్తున్నప్పటికీ బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, వెట్టిచాకిరి మొదలైన సాంఘిక దురాచారాలు అక్కడక్కడ కనిపిస్తున్నాయని వీటిని నివారించడానికి అధికారులతో పాటు ప్రజలు కూడా భాగస్వామి కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో డి.నాగరత్నం, డిస్ట్రిక్ట్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బి.నవీన, ఏ ఎల్ ఎస్ కోఆర్డినేటర్ రాధాకృష్ణ సిడబ్ల్యుసి ఇంచార్జి చైర్మన్ పి.వెంకటేశ్వరరావు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. ఎన్.వి.మునేశ్వరరావు,క్రాఫ్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ బి రవిబాబు, ప్యానల్ లాయర్ కూనా కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డ్రైవర్స్ డే



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** వాహనాలు నడిపే సమయంలో ఏకాగ్రతతో ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడంలో బాధ్యత కలిగిన వ్యక్తి డ్రైవర్ అని కొవ్వూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి.శివప్రసాద్ అన్నారు. శుక్రవారం కొవ్వూరు హోలీ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో డ్రైవర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. నిత్యం స్కూలుకు విద్యార్థులను తరలించే ఆటో డ్రైవర్లను సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ డ్రైవర్ వృత్తి ఎంతో ప్రాముఖ్యమైనదని , రోడ్డు ప్రమాదాలను నివారించడంలో బాధ్యతను కలిగి చాకచక్యంతో వాహనాలను నడుపుతూ, ప్రయాణికులకు రక్షణగా నిలుస్తారని, అన్నారు. వాహనాలు నడిపే సమయంలో డ్రైవర్లు మద్యం సేవించరాదని ప్రయాణికుల పట్ల గౌర మర్యాదలను పొందాలని అన్నారు. ఎంచు కున్న వృత్తిని దైవంగా భావించి తోటి వారికి ఆదర్శప్రాయంగా నిలవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు హోల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ నెల్సన్ అంటోనీ, ఆటో యూనియన్ సభ్యులు గొర్రెల యర్రన్న, పాలంగి రాజు, అనిమిల్లి మంగరాజు, బండ ప్రసాద్, కోటాని కృష్ణ, బిక్కవోలు బోసిబాబు, ఖండవల్లి రాజేంద్ర, మహమ్మద్ సయ్యద్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతంగా ఉంటే విధి నిర్వహణలో విజయం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులు ఒత్తిడిని జయించి ఆరోగ్యవంతంగా ఉంటే విధినిర్వహణలో విజయం సాధించవచ్చని మారేడుమిల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫిజియోథెరఫి కార్యక్రమం విజయవంతం అయ్యిందన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని దానిలో భాగంగా హైదరాబాద్ నిమ్స్ ప్రతినిధులు డా. రమేష్ ఆధ్వర్యంలో ఫిజియోథెరఫి ప్రోగ్రాం ఏర్పాటు చేసి ఉద్యోగులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా నిమ్స్ ప్రతినిధి డా. రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఏజెన్సీ ప్రాంతంలో అన్ని మండలాలలో ఫిజీయోథెరఫి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దీని ప్రధాన ఉద్దేశం ఆరోగ్యం, మెరుగైన జీవనశైలిపై అవగాహన కల్పించేం దుకు అన్నారు.ఈ కార్యక్రమంలో పరిపాలనా అధికారి రత్నకుమారి, సిబ్బంది కిరణ్, రేచల్, మనస్విని, కార్యదర్శులు విజయ్, సోమేశ్వరరావు, రాహుల్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పలుచోట్ల వ్యవసాయ శాఖ అధికారుల తనిఖీలు



**నర్సాపురం రూరల్, మేజర్న్యూస్:** మండలంలోని పలు గ్రామాలలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో,ప్రైవేటు డీలర్ల వద్ద ఏకకాలంలో సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఈద అనిల్ కుమారి, మండల వ్యవసాయ అధికారి ఎం సామ్యూల్ జాన్సన్,ఏఈఓ లక్ష్మీనారాయణలు ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమం అనంతరం వారుమాట్లాడుతూ రైతులు తగిన సమయంలో కావలసిన మోతాదు మేరకే కొనుగోలు చేయాలని అత్యధిక మోతాదులు కొనుగోలు చేయవద్దని అదేవిధంగా అటువంటి క్రయవిక్రయాలు జరిపిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయాన్ని అమ్మేవారు,కొనేవారు గమనించాలని సూచించారు. గ్రామాలలో పర్యటించి రైతుల వద్ద ఉన్న ఎరువుల నిల్వలను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఎక్కడా కూడా ఎరువుల కొరత లేదని అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని ,ఎవరైనా సరే కృత్రిమ ఎరువుల కొరత సృష్టించిన లేదా అటువంటి పుకార్లు పుట్టించిన తగు చర్యలకు బాధ్యులు అవుతారని అన్నారు.